


www.suryaa.com

నేటి దినపత్రిక సూర్య

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 7 ఫిబ్రవరి 2026 4 పేజీలు



# తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయం



- ఆదరిస్తే మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తాం
- నిజామాబాద్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి
- విధి నిర్వహణలో అమరులైన కానిస్టేబుళ్లు సౌమ్య, ప్రమోద్ కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కుల అందజేత
- డ్వాక్రా సంఘాలకు రూ. 200 కోట్ల రుణాలు పంపిణీ
- రూ. 700 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- నిజామాబాద్ జిల్లాపై వరాల జల్లు కురిపించిన సీ.ఎం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అన్ని కులాలు, అన్ని మతాల వారికి సమ ప్రాధాన్యతనిస్తూ, తెలంగాణాను అన్ని రంగాలలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ముందుకువెళ్తున్నామని ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వాన్ని ఆదరిస్తే మరింతగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు. అధికారం చేపట్టిన రెండేళ్ళ కాలం లోనే 70 వేల ప్రభుత్వఉద్యోగాలను భర్తీ చేశామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా కొలువుల జాతరను కొనసాగించామని గుర్తు చేశారు.నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం బర్ధీపూర్ శివారులో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ నుండి హెలికాప్టర్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావులతో (మిగతా 2లో)





## పెన్షన్ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వమే...

### - మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో పర్యటనలో భాగంగా కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని పలు వార్డులలో ఆయన పర్యటించారు. స్థానిక గాంధీ నగర్ 25వ వార్డ్ లో ఆయన పర్యటిస్తూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయితుంది ఇప్పటివరకు పేద ప్రజలకు పెన్షన్ ఇవ్వడం లేదని ఆయన ఎద్దేవా చేశారు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాము 20 పెన్షన్లు 2,000 రూపాయలు చేసిన ఘనత మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేనిని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆ రెండు వేల రూపాయల పెన్షన్ కూడా ఇవ్వడం సరిగా ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. రైతులకు రైతుబంధు లేదు బీడీ కార్మికులకు బీడీ పెన్షన్ లేదు ఒంటరి మహిళలకు పింఛన్ లేదు కల్యాణ లక్ష్మి లేదు షాది ముబారక్ లేదు ప్రజలచే ఎన్నుకున్న ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు (మిగతా 2లో)

## ఇందూరులో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ రాబోతుంది..

- 17 ఏళ్లుగా అవినీతి సొమ్మును పోగు చేసుకుని పన్ను కట్టని అవినీతి పరుడు 19 డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి
- ఈ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పిసిసి అధ్యక్షుడు ఎన్ని కోట్లకు అమ్ముడుపోయాడో ప్రజలకు సమాధానం చెప్పాలి
- ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

**సూర్య ఇందూరు**

ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ రాబోతుందని, 19 డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి 17 ఏళ్లుగా మున్సిపల్ కార్పొరేషన్ లో ఆస్తి పన్ను కట్టకుండా ఎగగొట్టి ఇప్పుడు కార్పొరేటర్ సీటు వచ్చిందని అక్షరాల 8 కోట్ల 16 లక్షల పైచిలుకు పన్ను కట్టిన అతను గెలిస్తే డివిజన్ కు డివిజన్ ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. అసలు ఆయనకు ఏం అనుభవం ఉందని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ టికెట్ ఇచ్చారని ఎన్ని కోట్లకు మహేష్ కుమార్ అమ్ముడు పోయారని (మిగతా 2లో)



# తెలంగాణాను దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

కలిసి ముఖ్యమంత్రి సాయంత్రం 4.00 గంటల సమయానికి బర్ధీపూర్ చేరుకోగా, హెలిప్యాడ్ వద్ద ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, ఇతర ప్రజాప్రతినిధులు సీ.ఎంకు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. తెలంగాణ యూనివర్సిటీలో రూ. 20 కోట్ల అంచనా వ్యయంతో వేర్వేరుగా నిర్మించనున్న ఎస్సీ బాలుర, బాలికల హాస్టళ్ల నిర్మాణ పనులకు సీ.ఎం శంకుస్థాపన చేశారు. అలాగే, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఇందల్‌వాయి లో సిబ్బంది నివాస గృహాలు (స్టాఫ్ క్వార్టర్స్), అదనపు సౌకర్యాల నిర్మాణానికి సంబంధించిన పనులకు, రూ.600 కోట్లతో ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు, తెలంగాణ యూనివర్సిటీలో రూ. 1.36 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి, రూ.43 కోట్లతో ఆడిటోరియం, పరిపాలనా భవనం (అడ్మిన్ బిల్డింగ్), సీఎస్ఈ భవనం విస్తరణకు సంబంధించిన పనులకు, రూ. 21 కోట్లతో రోడ్ల నిర్మాణం, విస్తరణ తదితర పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా తెలంగాణ యూనివర్సిటీలో రూ. 18 కోట్లను వెచ్చిస్తూ నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ కు ప్రారంభోత్సవం చేశారు. 1614 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ. 200 కోట్ల విలువ చేసే చెక్కును పంపిణీ చేశారు. విధి నిర్వహణలో మృతి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య, సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను సీ.ఎం రేవంత్ రెడ్డి తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో ప్రత్యేకతలు కలిగిన నిజామాబాద్ జిల్లా అంటే తనకు ప్రత్యేక అభిమానమని అన్నారు. నిజామాబాద్ గడ్డ మీద నుండే ప్రజాకవి దాశరథి నా తెలంగాణా కోటి రతనాల వీణ అని నినదించారని గుర్తు చేశారు. ఇదే జిల్లా నుండి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావు వంటి నిజాయితీ కలిగిన మచ్చ లేని నాయకులు ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో 10 సంవత్సరాలు, కేంద్రంలో 12 సంవత్సరాలుగా అధికారంలో కొనసాగిన గత పాలకులు నిజామాబాద్ జిల్లా అభివృద్ధిని పూర్తిగా విస్మరించాయని సీ.ఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. అందుకే 1931 సంవత్సరంలోనే నిజామాబాద్ మున్సిపాలిటీగా ఏర్పాటైనప్పటికీ, స్మార్ట్ సిటీగా గుర్తింపు దక్కలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఈ విషయమై స్థానిక పార్లమెంటు సభ్యుడు కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వాన్ని ఆదరిస్తే నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను అన్ని రంగాలలో ప్రగతి బాట పట్టిస్తామని సీ.ఎం స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ జిల్లాకు చెందిన దివంగత నేత డి.శ్రీనివాస్ పీ.సీ.సీ అధ్యక్షుడిగా, వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎల్పీ నేతగా ఉంటూ తమ పార్టీని రెండు పర్యాయాలు వరుసగా అధికారంలోకి తెచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం మహేష్ కుమార్ గౌడ్ సారథ్యం, తన నాయకత్వంలో రానున్న 2029 ఎన్నికల్లోనూ ప్రజా ప్రభుత్వమే వరుసగా అధికారంకి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ కార్పోరేషన్ సహా, ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటామనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. తనపై ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్ని లేనిపోని విమర్శలు చేసినా పట్టించుకోనని, అన్ని కులాలు, మతాలను సమన్వయము చేస్తూ తెలంగాణా రాష్ట్రాన్ని అభివృద్ధి పరంగా నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే ప్రధాన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. బహిరంగ సభలో వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు తాహెర్ బిన్ హందాన్, మానాల మోహన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీలు ఆకుల లలిత, అర్కల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్ ఇచ్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వమే...

(మొదటి పేజీ తరువాయి)

గురిచేస్తుందని ఆయన అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన గుర్తు చేశారు స్థానిక 25వ అవార్డులో టిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి అధికం రమేష్ గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ జిల్లా ఎన్నికల ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్ మాజీ కౌన్సిలర్ కారంగుల అంజలి రెడ్డి స్థానిక టిఆర్ఎస్ నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందూరులో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ రాబోతుంది..

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. డివిజన్ లో ప్రజలకు డబ్బు ఆశ చూపి ఓట్లు వేయించుకునే కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. అవినీతిపరుడైన ఆయన మరియు రాజకీయ పరిజ్ఞానం లేని ఆయన సతీమణికి ఏ విధంగా టిక్కెట్ ఇచ్చారో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఆయన ఒక వ్యాపారవేత్త అని ప్రజలు అతనిని గెలిపిస్తే రాజకీయాలను వ్యాపారంగా మార్చి ఇందూరును పూర్తిగా కబ్జా చేసి ఎక్కడపడితే అక్కడ తమ వ్యాపార సామ్రాజ్యాలు విస్తరింప చేస్తారని ఆయన దుయ్యబట్టారు. అదే డివిజన్ లో బిజెపి పార్టీ నుండి తమ అభ్యర్థి అయిన నా సోదరుడు లాంటి నాగోళ్ళ లక్ష్మీనారాయణ ఎటువంటి మచ్చలేని నాయకుడని అందుకే సర్వేలన్నీ అతను దాదాపు 45 శాతం మెజారిటీతో గెలుస్తాడని ప్రకటిస్తున్నాయని అన్నారు. తను ఎమ్మెల్యేగా గెలిచి దాదాపు రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎక్కడ కూడా అవినీతికి తావివ్వకుండా పేదలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించడం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు. బిజెపి అంటేనే అభివృద్ధి అని అభివృద్ధి అంటేనే బిజెపి అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో మెజార్టీ స్థాయిలో బిజెపి పార్టీ గెలుస్తుందని ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన అన్నారు. అవినీతిరహిత కార్పొరేషన్ను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నీతి నిజాయితీకి మారుపేరైన నాగోళ్ళ లక్ష్మీనారాయణ ను 19వ డివిజన్ ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే 42వ డివిజన్ బిజెపి అభ్యర్థి బెల్లాల్ శశాంక్, 43 వ డివిజన్ బిజెపి అభ్యర్థి సోమలింగం గారిని తమ సంబంధిత డివిజన్ వాసులు గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.

## ఆదరించి కార్పొరేటర్‌గా గెలిపించండి..

**- బీజేపీ అభ్యర్థి నాగోళ్ల లక్ష్మీనారాయణ.**

**సూర్య ఇందూర్:**



తాను ఎప్పటికీ ప్రజల మనిషినేనని.. ఆదరించి కార్పొరేటర్?గా గెలిపిస్తే ప్రజలకు సేవ చేస్తానని బీజేపీ 19వ డివిజన్? కార్పొరేటర్? అభ్యర్థి నాగోళ్ల లక్ష్మీనారాయణ అన్నారు.ఈ మేరకు కంఠేశ్వర్‌లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. నిజామాబాద్ నగరంలో బీజేపీ ఆధ్వర్యంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నాగోళ్ల లక్ష్మీనారాయణ అన్నారు.తనకు డివిజన్?పై పూర్తి పట్టు ఉందన్నారు. ఈ సందర్భంగా కాలనీల్లో ఓటర్లను కలిసి బీజేపీకి మద్దతివ్వాలని కోరారు.తనను కార్పొరేటర్‌గా గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజలకు సేవచేసే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ఎంపీ అర్వింద్ , ఎమ్మెల్యే ధన్‌పాల్ ఆధ్వర్యంలో నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నాగోళ్ల వివరించారు. డివిజన్‌తో పాటు నగరంలో పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. డివిజన్ ప్రజలు తనను ఆదరించాలని.. గెలిపిస్తే ఆదర్శవంతమైన పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా, మహిళా మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో శుక్రవారం 2025-2026 విద్యా సంవత్సరంలో 9 వ తరగతి చదువుతున్న విధార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు.10 వ తరగతి విద్యార్థులతో తమకు ఉన్నటువంటి అనుబంధాన్ని గుర్తు చేసుకొని ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వీడ్కోలు పలికారు.ఈ పాఠశాల మాకు ఎన్నో విద్యా, బుద్దులు, క్రమశిక్షణ నేర్పిందని 10 వ తరగతి విద్యార్థులు తెలిపారు.ఈ వీడ్కోలు సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట రాములు మాట్లాడుతూ పదవతరగతి తర్వాత విద్యార్థులందరూ చదువును కొనసాగిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోని బంగారు భవిష్యత్తు నిర్మించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ రాంగోపాల్, బోధన,బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా చేపట్టినట్లయితే చర్యలు తప్పవు

**సూర్య రెంజల్**

మండలంలో అక్రమ ఇసుక రవాణా చేపట్టినట్లయితే కఠినమైన చర్యలు తప్పవని తాహసిల్దార్ శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని నీలా, పేపర్ మిల్ గ్రామాల శివారు నుండి హంగార్గా గ్రామాల నుండి అక్రమంగా ఇసుక రవాణా చేపడుతారని సమాచారం మేరకు ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు తాహసిల్దార్ తెలిపారు. శివారు ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లు తెలిస్తే, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాను చేపట్టినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు, చట్టపరమైన మరియు కఠినమైన కేసులను నమోదు చేయడం జరుగుతుందని తాహసిల్దార్ హెచ్చరించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కల్యాణం..కమనీయం

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ మండలం మామిడిపల్లి గ్రామ శివారులో గల శ్రీ అపురూప ఆలయంలో ఉదయం నిత్యహోమం,బలిహరణం, శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం శుక్రవారం కమనీయంగా సాగింది. దేవాలయంలో పండితులు వేదమంత్రోచ్చరణల మధ్య స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించ్డానికి పెద్ద ఎత్తున భక్తుల తరలించారు.సాయంకాలం శ్రీవారికి గరుడసేవ నిర్వహించారు.స్వామివారి కల్యాణనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ అమృత లత,ప్రభాదేవి, సుజాత, వసంత,విజయ,సునీత,సురేందర్ రెడ్డి,భక్తులు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

**సూర్య, నాగిరెడ్డి పేట్**




మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు శుక్రవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు అలరించాయి. కార్యక్రమానికి అతిథిగా ఎంఈవో వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడారు..విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ ను అలవర్చుకోవాలని, తమ భవిష్యత్తు తమ నడవడికపై ఆధారపడి ఉందని, మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికి అనుగుణంగా సరైన ప్రణాళికతో తమ లక్ష్యాన్ని చేరుకోవాలని అభిలాషించారు. పదవ తరగతి పరీక్షలను ఎలాంటి భయము, బెరుకు లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నృత్యాలు, ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రంప్రసాద్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యాలయం తరలింపు

**సూర్య మోపాల్**

కిరాయి భవనంలో కొన సాగుతున్న మోపాల్ తహసీల్దార్ కార్యాలయాన్ని స్థానిక పంచాయతీ భవనంలోకి తరలించారు. నూతన భవనంలో ఉన్న పంచాయతీ కార్యాలయాన్ని పాత భవనంలోకి మార్చారు. భవనం కేటాయింపుకు సహకరించిన మోపాల్ సర్పంచ్ రవికుమార్ కు, పాలక వర్గానికి, ప్రజా ప్రతినిధులకు తహసీల్దార్ రేఖనాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# వివాహ సాంప్రదాయాలకి చెల్లుచీటీ



**సూర్య మోర్తాడ్**

నేటి సమాజంలో మారుతున్న వింత పోకడలు, సంస్కృతి, సాంప్రదాయాలకు చెల్లు చీటీ పాడుతున్నాయని, ముఖ్యంగా వివాహ కార్యక్రమాల్లో వింత పొకడలు కనిపిస్తున్నాయని, ప్రముఖ వేద జ్యోతిష్య పండితులు బంగారు నంది అవార్డు గ్రహీత సాహసం రంజిత్ కుమార్ శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. సూర్య న్యూస్ తో ఆయన మాట్లాడుతూ ఒక సమయంలో పెళ్లి పీటలపైనే వధూవరులు తొలిసారిగా చూసుకునేవారని, మారుతున్న కాలంలో మార్పు సహజమే కాని ప్రస్తుతం కనిపిస్తున్న ఆధునిక వింత పోకడలు ఆవేదనకు గురి చేస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా ఫోటోషూట్ ల పేరిట కాబోయే దంపతులు, ముందస్తుగానే సుదూర ప్రాంతాలకు వెళ్లి వస్తున్నారని, వారి మధ్య ఏర్పడ్డ చిన్నచిన్న అపోహాలు వారిని పెళ్లి పీటలకు దూరం చేస్తున్నాయని అన్నారు. ఇటీవల కాలంలో ఇలాంటి సంఘటనలు ఎక్కువగా చూస్తున్నామని, అన్నారు. అన్ని కోణాలు సంబంధాలను చూసుకున్న తర్వాతే ముందడుగు వేయాలని కోరారు. పెళ్లి వేడుకల్లోనూ అనవసర ఖర్చులకు ఆస్కారం లేకుండా చూసుకోవాలన్నారు. పెళ్లంటే నూరేళ్ల పంట అనే విషయాన్ని కూడా మర్చిపోవద్దని అన్నారు. తన వద్దకు వచ్చే వారికి పెళ్లి విషయంలో పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తున్నామని, ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లలకు వివాహం గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఒకరినొకరు తెలుసుకొని అడుగు ముందుకు వేయడం మంచి పద్ధతి అయినప్పటికిని దాన్ని సాకుగా తీసుకొని అనేక కార్యక్రమాల పేరిట వేస్తున్న అడుగులు తప్పుదారిలో పడితే ప్రమాదం ఉంటుందని అన్నారు. దీని విషయంలో తల్లిదండ్రులు పెళ్లి చేసుకోబోయే పిల్లలు ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు. వివాహం ప్రాధాన్యత తరువాత జీవితంపై యుక్త వయసు పిల్లలకు అవగాహనా కల్పించాల్సిన అవసరం కూడ ఉందని అన్నారు. వివాహ వయస్సు కూడ చాలా ముఖ్యమైనదని, ఎందరో మేధావులు ఎన్నో అంశాలను పరిగణలోకి తీసుకొని దానిని నిర్ధారించడం జరిగిందన్నారు.

## నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌ను సందర్శించిన సౌత్ క్యాంపస్ విద్యార్థులు

**సూర్య బిక్కనూర్**



మండలంలోని తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని సౌత్ క్యాంపస్ విద్యార్థులు శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా హైదరాబాదులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిజబిలిటీస్ ని సందర్శించారు. సోషల్ వర్క్ అధ్యాపకురాలు డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ.. మేధోపరమైన వైకల్యాలున్న వ్యక్తుల కోసం ఈ సంస్థ పని చేస్తుందని, వైద్య సేవలు, ప్రత్యేక విద్య, ఆక్యుపేషనల్ థెరపీ, ఫిజియోథెరపీ, స్పీచ్ అండ్ ఆడియోలజీ మరియు హైడ్రోథెరపీ లాంటి సేవలను సంస్థ అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ విభాగపు అధ్యాపకుడు డాక్టర్ యాలాద్రి విద్యార్థులు ఉన్నారు

## అంగన్వాడీ కేంద్రాలను గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు బలమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జి సిడిపిఓ శోభారాణి చెప్పారు. శుక్రవారం మండలంలోని కంచర్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రాలను ఆమె సందర్శించారు. అంగన్వాడి సెంటర్లలో స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం ఇంచార్జ్ సిడిపిఓ శోభారాణి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో అందించే ఆహారాన్ని తీసుకోవాలని గర్భిణీలకు బాలింతలకు వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ అంగన్వాడి సూపర్వైజర్ మంగ, అంగన్వాడి టీచర్ గీత, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఉన్నారు

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, మండల వైద్యురాలు దివ్య విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమున్నవారికి మందులు పంపిణీ చేశారు. చేతులను శుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలని, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఏవైనా అనారోగ్య సమస్యలు తలెత్తుతే సమీపంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించాలని వివరించారు. ఈకార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్యకర్త సుకన్య వసతి గృహ విద్యార్థులు ఉన్నారు

## నీటి పారుదల దినోత్సవం-వేసవి కార్యాచరణపై ఎంపీడీఓ

**సూర్య రాజంపేట్**



రాజంపేట మండలంలోని పొందుర్తి అన్నారం గ్రామంలో శుక్రవారం నీటి పారుదల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలకృష్ణ పాల్గొని గ్రామంలో వేసవి కార్యాచరణ ప్రణాళికపై సమీక్షించారు. రాబోయే వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌లు, మండల ప్రత్యేక అధికారి, ఏఈ తదితర అధికారులు హాజరయ్యారు...

## క్రీడాకారులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఉంటుంది

### సర్పంచ్ రేఖ సుదర్శన్

**సూర్య- బిక్కనూర్**



పట్టణానికి చెందిన క్రీడాకారులకు ఎల్లప్పుడూ తనవంతుగా ప్రోత్సాహం ఉంటుందని, పట్టణ సర్పంచ్ బాల్యాల రేఖ సుదర్శన్ చెప్పారు. శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలు సీఎం కప్ అథ్లెటిక్స్, కబడ్డీ క్రీడా పోటీలలో నియోజకవర్గస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు జెర్సీ, షర్ట్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని, జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో పట్టణ క్రీడాకారులు రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు గజ్జె వేణు కుమార్, ఆకుల రవి, దీప గ్రామ పంచాయతీ సిబ్బంది, క్రీడాకారులు ఉన్నారు

## ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు కావాలి

**సూర్య వేల్పూర్**



శుక్రవారం మండల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది తదితర శాఖల సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బాలకిషన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు క్షేత్రస్థాయిలో అమలు అయ్యేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇందిరమ్మ గృహాలను పూర్తి చేయించే విధంగా చూడాలని తెలిపారు .వేసవికాలం సమీపిస్తున్న దృష్ట కూలీల సంఖ్య ప్రతి గ్రామమునకు 30 కి తక్కువ కాకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన ఇసుక వాహనం అనే పథకం ద్వారా బుకింగ్ చేసి ఇసుక సరఫరా చేపట్టాలని సూచించారు. వేసవికాలం నీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చారు. గ్రామాలలో పరిశుద్ధ లోపల లేకుండా చూడాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చెల్లించాల్సిన నిధులకు సంబంధించి పత్రాలను వెంటనే జిల్లా కార్యాలయాలకు పంపే ఏర్పాట్లు చేయాలని ఉపాధి సిబ్బందికి ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఏపీవో మండల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు 2026 నిర్వహణలో భాగంగా కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికలు జరగగా అవి కామారెడ్డి ఎల్లారెడ్డి బాన్సువాడ బిచ్కుంద మున్సిపాలిటీలు పరిధిలో గల ఈనెల 9 సాయంత్రం ఐదు గంటల నుండి 11వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు డ్రై డేగ పాటించడం జరుగుతుంది.మద్యం దుకాణాలతో పాటు 28 బాలురు కళ్ళు దుకాణాలు కళ్ళు డిపోలు పూర్తిస్థాయిలో మూసి ఉంచబడునని జిల్లా ఎక్సైజ్ అధికారి హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు వీటన్నింటినీ సీజ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు దీనికి కామారెడ్డి ప్రజలు సహకరించాలని కోరారు.

## ఆటో డ్రైవర్లను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..

### - ఆటో జేఏసీ నేతల ఆగ్రహం.

**సూర్య బాన్సువాడ**



ఆటో జేఏసీ నిజాంబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల సమావేశం బాన్సువాడ గెస్ట్ హౌస్‌లో ఉమార్ ఖాన్ అధ్యక్షతన విలేకరుల సమా వేశంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతి థులుగా ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవి కుమా ర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే దస్తగిరి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ఏడాదికి రూ.12,000 ఆర్థిక సహాయం అందిస్తా మని హామీ ఇచ్చి సుమారు 30 లక్షల ఆటో డ్రైవర్ల ఓట్లు పొందిందన్నారు. అధికారంలోకి వచ్చి రెండే ళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా అమలు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల వేళ మళ్లీ ఆటో డ్రైవర్లను మోసం చేసేందుకు ముఖ్య మంత్రి ఆటో డ్రైవర్ల ఓట్లు అడగడానికి వస్తున్నారని ఆరోపించారు. ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చిన తర్వాతే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వా నికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో నిజాంబాద్ జిల్లా అధ్యక్షుడు తగ్గేల్లి బాలరాజ్‌తో పాటు సాదిక్, జార్జ్, రఫీ, ఇర్ఫాన్, ఆసిఫ్ ఖాన్, ఫిరోజ్, గఫూర్, ఎండి ముక్తాఫ్, షేక్ జాఫర్, సాహిబ్, గంగారం, ఇషాక్, ఎస్ కే ఫయాజ్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కళ్యాపూర్ సర్పంచ్ రెమ్మ భానుచందర్

**సూర్య రెంజల్**



మండలంలోని కళ్యాపూర్ గ్రామ సర్పంచ్ రెమ్మ భానుచందర్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. శుక్రవారం నిజామాబాద్ లోని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్వగృహంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి, ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పుకున్నారు. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులతో కలిసి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆకర్షితులై మరియు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డ్ సభ్యులు బంటు ఇందిరా సాయిలు, గంగోని రాజేష్, ఇస్మాయిల్, ప్రవీణ్, లక్ష్మణ్, గంగాధర్, రాజు లు చేరారు. వీరి వెంట దండిగుట్ట సర్పంచ్ ధనుంజయ్ మరియు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మృతుడి వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వాలి

### - ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలోని సీఎస్ఐ చర్చి గ్రౌండ్ సమీపంలో నాలుగు రోజుల క్రితం సగంగా తెగిపోయిన మృతదేహం లభ్యమవడం కలకలం సృష్టించింది. అనంతరం బుధవారం రాత్రి మృతదేహానికి సంబంధించిన తల, చేతులు సహా మరికొన్ని భాగాలు ముక్కలుగా లభించాయి. దీంతో ఈ కేసు పోలీసులకు సవాల్‌గా మారింది.పోలీసుల ప్రాథమిక విచారణలో మృతుడిని ఇతర ప్రాంతంలో హత్య చేసి, ఆధారాలు దాచే ఉద్దేశంతో శరీరాన్ని ముక్కలుగా చేసి పడేసినట్లు అనుమానిస్తున్నారు. మృతదేహం ఎవరిదన్న దానిపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మృతదేహానికి సంబంధించిన వివరాలు అందించిన వారికి రూ.10 వేల బహుమతి ఇస్తామని ఎస్పీ రాజేష్ చంద్ర గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 25--30ఏళ్లు ఉండవచ్చని, తలపై జుట్టు లేకుండా గడ్డం ఉందన్నారు. మణికట్టుకు నల్ల తాయత్తు కట్టుకొని ఉందన్నారు. ఈ వివరాలకు సరిపోలే వ్యక్తులు ఎవరైనా ఇటీవల అదృశ్యమై ఉంటే లేదా ఘటనపై సమాచారం ఉన్న వారు టౌన్ సీఐ 87126 86145 నంబర్?ను సంప్రదించాలని పోలీసులు కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

## అన్నసాగర్లో అంగన్వాడి స్కూల్‌కి మార్కింగ్

### - సర్పంచ్ స్రవంతి శ్రీనివాస్ గౌడ్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని అన్నసాగర్ గ్రామంలో ఎంపీడీవో తహెరా బేగం ఆదేశాల మేరకు శక్రవారంలో వాష్ రూమ్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని మార్కింగ్ చేసినట్లు సర్పంచ్ స్రవంతి గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్రవంతి సాయగౌడ్ , ఉప సర్పంచ్ జీ నాగరాజు, పంచాయితీ రాజ్ అధికారులు గ్రామ పంచాయతీ , కారోబార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**- పాల్గొన్న అర్ డి వో ,తహసిల్దార్**

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి కళాశాల మహిళా సాధికారత విభాగము లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్ర వారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అర్ డి వో పార్థ సింహారెడ్డి పాల్గొన్నారు విద్యార్థులు స్వహస్తాలతో చేసిన రకరకాల వంటలతో ఉపాధ్యాయులను విద్యార్థులు అలరించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ ను ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థసింహా రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ డా ఇ. లక్ష్మీ నారాయణ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు ఆహార పదార్థాల అవగాహన, తయారీ నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా సృజనాత్మక, శ్రమ సంస్కృతి అలవర్చుకుంటారు అని అన్నారు. అనంతరం ఆర్డీవో విద్యార్థిని విద్యార్థులు చేసిన వంటకాలను రుచి చూశారు. ఆయన వెంట ఎల్లారెడ్డి తహసీల్దార్ ప్రేమ్ కుమార్, డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్ ఉన్నారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా రకరకాల వంటకాలతో, వివిధ రకాల స్టాల్స్ పెట్టి ఉల్లాసంగా ఒక పండగ లా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం చివర కళాశాల ప్రిన్సిపల్ డా ఇ. లక్ష్మీనారాయణ ఫుడ్ ఫెస్టివల్ లో విశేష కృషి చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా సాధికార విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎస్ గోదావరి ఎన్ఎస్ఎస్ విభాగం అధిపతులు చంద్రకాంత్, రాణి లు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంచంద్రకాంత్, ఐ క్యూ ఏ సి సమన్వయకర్త డాక్టర్ వి శంకరయ్య, టి ఎస్ కే సి సమన్వయకర్త జె శివ కుమార్, అధ్యాపకులు ఏ. ప్రభాకర్ రావు, అరుణ్ కుమార్, నాగసీక,డాక్టర్ గంగారెడ్డి, డాక్టర్ సిద్దు రాజు, కృష్ణ ప్రసాద్, శశిధర్, సంగీత, కీర్తి స్వప్న,సురేష్ రెడ్డి, మోహిన్, దశరథ్, అధ్యాపకేతరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండల కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ ప్రిన్సిపల్ మహమ్మద్ రఫీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సాయి స్కూల్ ప్రిన్సిపల్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ .. విద్యార్థి దశలో పదవ తరగతి తొలిమెట్టు అని, విద్యార్థులు అందరూ శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులు అయోమయానికి లోను కాకుండా ధైర్యంగా పరీక్షలు వ్రాయాలని, ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని సూచించారు. పట్టుదలగా చదివితే విజయం మీ సొంతం అవుతుంది. విద్యార్థి దశలో మీరు చేస్తున్న కృషి మీ భవిష్యత్తును నిర్ణయిస్తుందని అన్నారు. పదో తరగతితోనే చదువులు నిలిపివేయకుండా ఉన్నత విద్యలను అభ్యసించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నేడు ఎల్లారెడ్డికికి కేటీఆర్ రాక

**- మాజీ జెడ్పిటిసిల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి,**



ఎల్లారెడ్డి పట్టణంలోని, జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎల్లారెడ్డి పట్టణంలో శనివారం కార్నర్ సమావేశం కు ముఖ్య అతిథిగా, బిఆర్ఎస్ పార్టీ, వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీ రామారావు ఎల్లారెడ్డి పట్టణంలో జరగనున్న కార్నర్ సమావేశానికి హాజరుకారునట్లు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మారాజు ఫామ్ హౌస్ లో సాయంత్రం ఏడు గంటలకు విలేకర్ల సమావేశంలో మాజీ జడ్పీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి తెలిపారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, స్టార్ కంపెనర్ మనోహర్ రెడ్డి ఎల్లారెడ్డి పట్టణంలోని ,మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఫామ్ హౌస్ లో పత్రికా సమావేశంలో తెలిపారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ రాకతో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని బారాస పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి కపిల్ రెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, సదాశివ్ నగర్ నాయకులు పడిగెల రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా క్యాలెండర్ ఆవిష్కర్ణ

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా క్యాలెండర్ ను శుక్రవారం లింగంపేట్ బీసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం కామారెడ్డి జిల్లా సోషల్ మిడియా ఇంచార్జి రాజేందర్,మండల నాయకులు సురేష్, సంతోష్,దత్తయ్య, శంకర్,మారుతి, మహేందర్,రాజు,బీసీ యూత్ జిల్లా కార్యదర్శి మహేష్ బాబు,యువకులు గణేష్,నరేష్,రాజు,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు కావాలి

**సూర్య వేల్పూర్**




శుక్రవారం మండల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది తదితర శాఖల సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బాలకిషన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు క్షేత్రస్థాయిలో అమలు అయ్యేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇందిరమ్మ గృహాలను పూర్తి చేయించే విధంగా చూడాలని తెలిపారు .వేసవికాలం సమీపిస్తున్న దృష్ట కూలీల సంఖ్య ప్రతి గ్రామమునకు 30 కి తక్కువ కాకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన ఇసుక వాహనం అనే పథకం ద్వారా బుకింగ్ చేసి ఇసుక సరఫరా చేపట్టాలని సూచించారు. వేసవికాలం నీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చారు. గ్రామాలలో పరిశుద్ధ లోపల లేకుండా చూడాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చెల్లించాల్సిన నిధులకు సంబంధించి పత్రాలను వెంటనే జిల్లా కార్యాలయాలకు పంపే ఏర్పాట్లు చేయాలని ఉపాధి సిబ్బందికి ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఏపీవో మండల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు 2026 నిర్వహణలో భాగంగా కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికలు జరగగా అవి కామారెడ్డి ఎల్లారెడ్డి బాన్సువాడ బిచ్కుంద మున్సిపాలిటీలు పరిధిలో గల ఈనెల 9 సాయంత్రం ఐదు గంటల నుండి 11వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు డ్రై డేగ పాటించడం జరుగుతుంది. మద్యం దుకాణాలతో పాటు 28 బాలురు కళ్ళు దుకాణాలు కళ్ళు డిపోలు పూర్తిస్థాయిలో మూసి ఉంచబడునని జిల్లా ఎక్సైజ్ అధికారి హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు వీటన్నింటినీ సీజ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు దీనికి కామారెడ్డి ప్రజలు సహకరించాలని కోరారు.

## సామాజిక సేవతోనే పరిపూర్ణ వ్యక్తిత్వం

**- ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడే విద్యార్థుల్లో ఉన్నతమైన వ్యక్తిత్వం రూపుదిద్దుకుంటుందని కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో వేల్పుగొండ గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరం శుక్రవారం ఘనంగా ముగిసింది. ముగింపు వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపల్ వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. సామాజిక స్పృహ కలిగిన విద్యార్థులు దేశానికి ఆస్తి అని కొనియాడారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. కిష్టయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు తమ జీవితంలో క్రమశిక్షణ, ఏకాగ్రత, లక్ష్యంపై స్పష్టతను కలిగి ఉండాలని, ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని సూచించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాజ్ గంభీరావు గత ఏడు రోజులుగా గ్రామంలో చేపట్టిన శ్రమదానం, ఆరోగ్య అవగాహన సదస్సులు, సర్వేలు మరియు ఇతర సేవా కార్యక్రమాల నివేదికను చదివి వినిపించారు. శిబిరంలో చురుగ్గా పాల్గొన్న వాలంటీర్లకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జి. శ్రీనివాసరావు, డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, కె. శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ శోభా సాగర్, తిరుమలరావు, వార్డు సభ్యులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ ప్రతిభ పరీక్ష విజేతలు

**సూర్య బాల్కొండ**



రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నిజామాబాద్ శాఖ ఆధ్వర్యంలో బాల్కొండ హై స్కూల్ లో బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాలలోని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు తెలుగు, హిందీ సబ్జెక్టులలో ప్రతిభాపరీక్షలు (టాలెంట్ టెస్ట్) నిర్వహించనైనది. తెలుగు టాలెంట్ టెస్ట్ లో బాల్కొండ మండలంలో వినిజ జడ్పీహెచ్ఎస్ వన్నెల్( బి) ప్రథమ, రక్షిత జెడ్ పి హెచ్ ఎస్ చిట్టాపూర్ ద్వితీయ ముప్కాల్ మండలంలో వైష్ణవి జడ్పీహెచ్ఎస్ ముప్కాల్ ప్రథమ, వర్ష జెడ్ పి హెచ్ ఎస్ ముప్కాల్ ద్వితీయ, మెండోరా మండలంలో గంగ అశ్విని జడ్పీహెచ్ఎస్ సావెల్ ప్రథమ, గంగ జడ్పీహెచ్ఎస్ సావెల్ ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. హిందీ టాలెంట్ టెస్ట్ లోబాల్కొండ మండలంలో సాయి శివాణి జెడ్పిహెచ్ఎస్ బాల్కొండ ప్రథమ, గంగోత్రి కేజీబీవీ బాల్కొండ ద్వితీయ ముప్కాల్ మండలంలో మోక్ష జెడ్ పి హెచ్ ఎస్ ముప్కాల్ ప్రథమ, శ్రీ నందు జెడ్పిహెచ్ఎస్ ముప్కాల్,మెండోరా మండలంలో అబ్దుల్ ఫజల్ జడ్పిహెచ్ఎస్ పోచంపాడ్ ప్రథమ,శ్రీశాంత్ జెడ్ పి హెచ్ ఎస్ వెల్గటూరు ప్రథమ, రిషిత జెడ్ పి హెచ్ ఎస్ సావెల్ ద్వితీయ బహుమతులు అందుకున్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులు త్వరలో నిర్వహించబోయే జిల్లా స్థాయి పోటీలకు హాజరు కావలసి ఉంటుంది. బాల్కొండ మండల విద్యాశాఖాధికారి బట్టు రాజేశ్వర్ ఫలితాలను ప్రకటించారు. విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని చదువులో ముందంజలో ఉండాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.

## నీటి పారుదల దినోత్సవం-వేసవి కార్యాచరణపై ఎంపీడీఓ

**సూర్య రాజంపేట్**

రాజంపేట మండలంలోని పొందుర్తి అన్నారం గ్రామంలో శుక్రవారం నీటి పారుదల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలకృష్ణ పాల్గొని గ్రామంలో వేసవి కార్యాచరణ ప్రణాళికపై సమీక్షించారు. రాబోయే వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌లు, మండల ప్రత్యేక అధికారి, ఏఈ తదితర అధికారులు హాజరయ్యారు...